# శుభచింతక మణిగా అయ్యి విశ్వాన్ని చింతల నుండి ముక్తిచేయండి....10-11-87

ఆత్మికవ్యక్తిత్వంతో సంపన్నంగా ఉండే తన యొక్క శుభచింతకులైన మణులకు సేవా ప్రోగ్రామ్ యొక్క సఫలతకి పునాదిని చెప్తూ సాగరుడైన బాప్‌దాదా మాట్లాడుతున్నారు.

ఈరోజు సాగరుడైన తండ్రి నలువైపుల ఉన్న తన యొక్క విశేషమైన శుభచింతకులైన మణులను చూస్తున్నారు. సాగరుడైన బాబా యొక్క మణులు విశ్వంలో తమ యొక్క శుభచింతక కిరణాలతో ప్రకాశిస్తున్నాయి.ఎందుకంటే ఈ రోజుల్లో విశ్వంలో సర్వాత్మలు కృత్రిమమైన మెరుపు కలిగిన చింతామణులు. ఇలా అల్పకాలికంగా మెరిసే చింతామణులను శుభచింతక మణులైన మీరు మీ శుభచింతన యొక్క శక్తి ద్వారా పరివర్తన చేసున్నారు.ఎలా అయితే సూర్యుని కిరణాలు దూరదూరంలో ఉన్న అంధకారాన్ని కూడా తొలగిస్తాయో అదేవిధంగా శుభచింతక మణులైన మీ యొక్క శుభసంకల్ప రూపీ మెరుపు లేదా కిరణాలు విశ్వం నలువైపుల వ్యాపిస్తున్నాయి ఈ రోజుల్లో కొంతమంది ఆత్మలు అర్ధం చేసుకుంటున్నారు.ఏదో ఆత్మికలైట్ గుప్తరూపంలో పని చేస్తుంది అని, కానీ ఆ లైట్ ఎక్కడినుండి ఆ పని చేస్తుంది అనేది తెలుసుకోలేకపోతున్నారు.ఏదో ఉంది అనేంత వరకు ప్రేరణ రావటం ప్రారంభం అయ్యింది.చివరికి తిరుగుతూ, తిరుగుతూ అసలైన స్థానానికి చేరిపోతారు.ఈ ప్రేరణ అనేది కూడా శుభచింతకమణులైన మీ శ్రేష్టసంకల్పం యొక్క మెరుపే. బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డ యొక్క మస్తకం ద్వారా మణి యొక్క మెరుపుని చూస్తున్నారు. ఎందుకంటే నెంబర్‌వారీగా మెరుస్తున్నారు.అందరూ శుభచింతక మణులే కానీ మెరుపు అనేది నెంబర్‌వారీగా ఉంది.

శుభచింతకులుగా అవ్వటం, ఇదే సహజరూపం యొక్క మనసాసేవ. ప్రతి బ్రాహ్మణాత్మకు లేదా అజ్ఞాని ఆత్మ గురించి అయినా కానీ నడుస్తూ తిరుగుతూ కూడా ఈ సేవ చేయవచ్చు. శుభచింతకులుగా అయ్యే మీ అందరి తరంగాలు వాయుమండలాన్ని మరియు చింతామణులైన వారి వృత్తిని చాలా సహజంగా పరివర్తన చేస్తాయి. ఈరోజుల్లో మనుష్యాత్మల జీవితంలో నలువైపుల అంటే వ్యక్తుల ద్వారా వైభవాల ద్వారా, వ్యక్తులలో కూడా స్వార్ధభావం కారణంగా, వైభవాల ద్వారా అల్పకాలిక ప్రాప్తి లభిస్తున్న కారణంగా, కొద్ది సమయం శ్రేష్ట ప్రాప్తి యొక్క అనుభవం అవుతుంది కానీ మరలా ఆ అల్పకాలిక సంతోషం కొద్ది సమయంలో చింతగా మారిపోతుంది. అంటే వ్యక్తి, వైభవాలు అనేవి చింతలను తొలగించేవికావు, కానీ చింతలను ఉత్పన్నం చేయడానికి నిమిత్తం అవుతాయి. ఇలా ఏదో చింతలో అలజడి అయ్యే ఆత్మలకు శుభచింతకులైన ఆత్మలు చాలా కొద్దిగానే కనిపిస్తారు. శుభచింతకులైన ఆత్మల దగ్గర కొద్ది సమయం ఉన్నా కానీ అనేక చింతలను తొలగించడానికి ఆధారం అవుతుంది. కనుక ఈరోజుల్లో విశ్వానికి శుభచింతకులైన ఆత్మలు అవసరం. అందువలనే శుభచింతక మణులు లేదా ఆత్మలైన మీరు విశ్వానికి అతి ప్రియమైనవారు. కనుక ఎప్పుడైతే మీ సంపర్కంలోకి వస్తారో అప్పుడు ఇటువంటి శుభచింతకులు ప్రపంచంలో ఎవరూ కనిపించటం లేదు అని అనుభవం చేసుకుంటారు.

సదా శుభచింతకులుగా ఉండటానికి విశేష ఆధారం - శుభచింతన, ఎవరికైతే సదా శుభచింతన ఉంటుందో వారు తప్పకుండా శుభచింతకులుగా ఉంటారు. ఒకవేళ అప్పుడప్పుడు

Created by Universal Document Converter

వ్యర్థచింతన లేదా పరచింతన ఉంటే సదా శుభచింతకులుగా కూడా ఉండలేరు. శుభచింతకులైన వారు ఇతరుల వ్యర్థచింతన, పరచింతన కూడా సమాప్తి చేసేవారిగా ఉంటారు. ప్రతి ఒక్క శ్రేష్టసేవాధారి అంటే శుభచింతక మణులకు శుభచింతన యొక్క శక్తిశాలి ఖజానా సదా నిండుగా ఉంటుంది. నిండుగా ఉన్న కారణంగానే ఇతరులపట్ల శుభచింతకులుగా అవుతారు. శుభచింతకులు అంటే సర్వ జ్ఞానరత్నాలతో నిండుగా ఉండే వారు. ఇలా జ్ఞాన సంపన్నదాత అయ్యి ఇతరుల పట్ల సదా శుభచింతకులుగా అవుతారు. కనుక పరిశీలన చేసుకోండి - మొత్తం రోజంతటిలో ఎక్కువ సమయం శుభచింతన ఉంటుందా లేదా పరచింతన ఉంటుందా? శుభచింతనతో ఉండే ఆత్మలు సదా తమ యొక్క సంపన్నత యొక్క నషాలో ఉంటారు. అందువలన శుభచింతక స్వరూపం ద్వారా ఇతరులకి ఇస్తూ ఉంటారు మరియు నిండుతూ ఉంటుంది. పరచింతన మరియు వ్యర్థచింతనతో ఉండే ఆత్మలు సదా ఖాళీగా ఉన్న కారణంగా తమని తాము బలహీనంగా అనుభవం చేసుకుంటారు. అందువలన సదా శుభచింతకులుగా అయ్యి ఇతరులకి ఇచ్చే పాత్రులుగా కాలేకపోతున్నారు. వర్తమాన సమయంలో సర్వుల చింతలను తొలగించటానికి నిమిత్తంగా అయ్యే శుభచింతకులైన మణులు మీ అవసరం ఉంది. చింతకు బదులు శుభచింతన యొక్క అనుభవీగా తయారుచేయాలి. ఎక్కడ శుభచింతన ఉంటుందో అక్కడ చింత స్వతహాగానే సమాప్తి అయిపోతుంది. కనుక సదా శుభచింతకులుగా అయ్యి గుప్తసేవ చేస్తున్నారు కదా?

ఏదైతే బేహద్ (అనంతమైన) విశ్వ సేవ యొక్క (ప్లాన్) పద్ధతి తయారు చేసారో, ఆ పద్ధతి సహజంగా సఫలం అవ్వటానికి ఆధారం - శుభచింతక స్థితి. అనేరకాలైన ఆత్మలు సంబంధ, సంపర్కంలోకి వస్తాయి. అటువంటి ఆత్మలపై శుభచింతకులుగా అవ్వటం అంటే ఆ ఆత్మలకి ధైర్యమనే రెక్కలు ఇవ్వడం. ఎందుకంటే సర్వాత్మలు చింత అనే చితిపై కూర్చున్న కారణంగా తమ ధైర్యం మరియు ఉత్సాహ, ఉల్లాసాల అనే రెక్కలు బలహీనంగా చేసుకున్నారు. శుభచింతక ఆత్మలైన మీ యొక్క శుభభావన వారి రెక్కలలో శకిన్తి నింపుతుంది మరియు శుభచింతకులైన మీ భావనల ద్వారా ఎగరటం ప్రారంభిస్తారు మరియు సహయోగిగా అవుతారు. లేకపోతే కనుక బలహీనంగా అయిపోయి సుఖమయ ప్రపంచం తయారు చేసే శక్తి మాకు ఎక్కడ ఉంది? అని అంటారు. స్వయాన్నే తయారుచేసుకోలేని మేము విశ్వాన్ని ఎలా తయారుచేస్తాము? అని ఇలా విశ్వాన్ని మార్చటం చాలా కష్టం అంటారు. ఎందుకంటే వర్తమానంలో అన్ని శక్తుల యొక్క ఫలితం చూసారు, అందువలన కష్టం అని అనుకుంటున్నారు. ఆ విధమైన బలహీన ఆత్మలకి, చింత యొక్క చితిపై కూర్చున్న ఆత్మలకి మీ యొక్క శుభచింతక స్థితి బలహీనం నుండి మనస్సు యొక్క ఆనందాన్ని పొందేవారిగా చేయాలి. ఏవిధంగా అయితే పూర్తి మునిగిపోయిన మానవులకి గడ్డిపరక యొక్క తోడు కూడా సంతోషాన్నిస్తుంది మరియు ధైర్యాన్నిస్తుంది. ఇలా మీ శుభచింతక స్థితి వారికి తోడుగా అనుభవం అవుతుంది, కాలిపోతున్న ఆత్మలకి శీతలనీటి యొక్క అనుభవం అవుతుంది. సర్వుల సహయోగం పొందడానికి ఆధారం కూడా శుభచింతక స్థితి. ఎవరైతే సర్వుల పట్ల శుభచింతకులుగా ఉంటారో వారికి సర్వుల నుండి సహయోగం స్వతహాగానే లభిస్తుంది. శుభచింతక భావన ఇతరుల మనస్సులో సహయోగం యొక్క భావనని సహజంగా మరియు స్వతహాగా ఉత్పన్నం చేస్తుంది. శుభచింతక ఆత్మలపట్ల ప్రతి ఒక్కరి మనస్సు నుండి స్నేహం ఉత్పన్నం అవుతుంది మరియు ఆ స్నేహమే సహయోగిగా చేస్తుంది. ఎక్కడ స్నేహం ఉంటుందో

Created by Universal Document Converter

అక్కడ సమయం, ధనం, సహయోగం సదా బలిహారం చేయడానికి తయారవుతారు. కనుక శుభచింతక స్థితి అనేది స్నేహిగా చేస్తుంది మరియు స్నేహమనేది అన్ని రకాలుగా సహయోగంలో బలిహారం చేయిస్తుంది. అందువలన సదా శుభచింతనతో సంపన్నంగా ఉండండి, శుభచింతకులుగా అయ్యి సర్వులని స్నేహిగా, సహయోగిగా చేయండి. శుభచింతక్ ఆత్మ సర్వుల ద్వారా సంతుష్టత యొక్క సర్టిఫికెట్ సహజంగా తీసుకుంటుంది. శుభచింతకులే సదా ప్రసన్నత యొక్క వ్యక్తిత్వంలో ఉంటారు మరియు విశ్వం ముందు విశేష వ్యక్తిత్వం కలిగినవారిగా అవుతారు. ఈరోజుల్లో వ్యక్తిత్వం కలిగిన ఆత్మలు కేవలం ప్రసిద్దమైనవారిగా అంటే వారి పేరు ప్రసిద్ధం అవుతుంది. కానీ ఆత్మిక వ్యక్తిత్వం కలిగిన మీరు కేవలం ప్రసిద్ధమైనవారిగా అంటే మహిమాయోగ్యంగా నే కాదు కానీ మహిమాయోగ్యంగా అవ్వటంతో పాటు పూజ్యనీయంగా కూడా అవుతున్నారు. ధర్మక్షేత్రంలో, రాజ్యక్షేత్రంలో, విజ్ఞానక్షేత్రంలో ఎంత వ్యక్తిత్వం కలిగిన వారిగా ప్రసిద్దమైనవారైనా కానీ మీ ఆత్మికవ్యక్తిత్వం సమానంగా 63 జన్మలు పూజ్యనీయంగా కాలేరు. సంతోషం, తోడు, ధైర్యమనే రెక్కలు, ఉత్సాహ, ఉల్లాసాలు ఇలా సర్వులకు ఏవైతే మీ ద్వారా లభిస్తున్నాయో ఆ ప్రాప్తి యొక్క ఆశీర్వాదాలు కొందరిని అధికారి బిడ్డగా తయారుచేస్తున్నాయి మరియు కొందరిని భక్తి ఆత్మలుగా తయారుచేస్తున్నాయి. అందువలనే అనేక జన్మలు పూజ్యనీయంగా అయిపోతున్నారు. శుభచింతకులు అంటే చాలాకాలం యొక్క పూజ్యాత్మలు.

అందువలన ఆ విశాలకార్యం ప్రారంభం చేయటంతో పాటు , ఇతర ప్రోగామ్స్ ఏవైతే తయారు చేసుకుంటున్నారో వాటితో పాటు స్వయం పట్ల ఈ ప్రోగామ్ తయారుచేసుకోండి -

1. సదా ప్రతీ ఆత్మపట్ల అనేక రకాలైన భావనలను పరివర్తన చేసుకుని సదా ఒకే శుభచింతక భావన పెట్టుకుంటాను.

2. సర్వులని స్వయం కంటే ముందుకి తీసుకువెళ్ళటంలో మరియు ముందు పెట్టే శ్రేష్టసహయోగం సదా ఇస్తూ ఉంటాను.

3. సుఖమయ సంసారం అంటే శ్రేష్ట విశ్వం తయారుచేసేటందుకు శ్రేష్టకామన ద్వారా సర్వులకు సహయోగి అవుతాను.

4.సదా వ్యర్ధచింతన మరియు పరచింతనను సమాప్తి చేసి అంటే జరిగిపోయిన విషయాలకి బిందువు పెట్టి, బిందువు గా అంటే మణిగా అయ్యి సదా విశ్వానికి మరియు సర్వులకి శ్రేష్ట భావన, శ్రేష్టకామన, స్నేహ భావన, సమర్థ చేసే భావన యొక్క కిరణాల ద్వారా వెలుగునిస్తూ ఉంటాను. ఇలా స్వయం యొక్క ప్రోగామ్ మొత్తం పోగ్రామ్ యొక్క సఫలతకి పునాది. ఈ పునాదిని సదా గట్టిగా ఉంచుకోవాలి. అప్పుడు స్వతహాగానే ప్రత్యక్షత యొక్క ధ్వని ప్రతిధ్వనిస్తుంది. అర్థమైందా? అందరూ కార్యానికి నిమిత్తులు కదా! విశ్వానికి సహయోగి అవుతున్నారు కానీ మొదట మీరు నిమిత్తులు. చిన్నవారు, పెద్దవారు, ఆరోగ్యంతో ఉన్నవారు, అనారోగ్యంతో ఉన్నవారు, మహారధీలు, గుఱ్ఱపుసవారీలు - అందరూ సహయోగులే. కాల్‌బలం వారు లేనే లేరు. అందరి వ్రేలు కావాలి. ప్రతి ఒక ఇటుకకి గొప్పతనం ఉంది. కొందరు పునాదికి ఆధారమైన ఇటుకలు, కొందరు గోడకు అవసరమైన ఇటుకలు అయినా కానీ ప్రతి ఒక ఇటుకకి గొప్పతనం ఉంది. మీరందరూ మేము కూడా ప్రోగ్రామ్ చేస్తున్నాము అని అనుకుంటున్నారా లేదా ఎవరైతే ప్రోగామ్ తయారుచేసారో వారిదే ప్రోగ్రామ్ అనుకుంటున్నారా? మా ప్రోగ్రామ్ అంటున్నారు

Created by Universal Document Converter

కదా! బాప్‌దాదా పిల్లల యొక్క విశాలకార్యాన్ని మరియు ప్రోగ్రామ్ చూసి సంతోషిస్తున్నారు. దేశవిదేశాలలో విశాలకార్యం యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు మంచిగా ఉన్నాయి. ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మలో విశ్వాత్మలపై జాలి, దయ ఉంది - మా సోదరీ సోదరులందరూ తండ్రి తన కార్యం చేస్తున్నారు అని తండ్రి యొక్క ప్రత్యక్షతా ధ్వని వినాలి, సమీపంగా రావాలి, సంబంధంలోకి రావాలి, అధికారి అవ్వాలి, పూజ్యదేవతలు అవ్వాలి లేదా ప్రసిద్ధి పొందిన 33 కోట్ల మందిలో వారిగానైనా అయినా కానీ ధ్వని తప్పక వినాలి అని. ఇటువంటి ఉత్సాహం ఉంది కదా? ఇప్పుడైతే 9 లక్షలమంది కూడా తయారుకాలేదు. కనుక మీ ప్రోగ్రామ్ అర్ధమైందా? మీ స్థితి యొక్క ప్రోగ్రామ్‌లోనే మీ విశ్వం తయారవుతుంది.

**దేశ విదేశాల బేహద్ బాబా యొక్క బేహద్‌సేవాధారి పిల్లలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## పూజ్యదేవాత్మగా అయ్యేటందుకు
## సాధనం - పవిత్రతా శక్తి...... 14-11-87

**పవిత్రభవ అనే వరదానం ఇచ్చే బాప్‌దాదా తన యొక్క లైట్‌కిరీటధారి (ప్రకాశకిరీటం) పిల్లలతో మాట్లాడుతున్నారు:-**

ఈరోజు ఆత్మిక దీపమైన బాబా తన యొక్క దీపపురుగులని చూస్తున్నారు. ప్రతి ఒక ఆత్మిక దీపపు పురుగు తమ యొక్క ఉత్సాహ, ఉల్లాసాల అనే రెక్కలతో ఎగురుకుంటూ వచ్చి ఈ ఆత్మిక సభలోకి చేరుకున్నారు. ఈ ఆత్మిక సభ విచిత్రమైన మరియు అలౌకిక సభ దీని గురించి ఆత్మిక తండ్రికి మరియు ఆత్మిక పిల్లలకు మాత్రమే తెలుసు. ఈ ఆత్మిక ఆకర్షణ అనేది సహజంగా మాయ యొక్క ఆకర్షణ నుంచి విడిపించేది. ఎందుకంటే ఈ ఆకర్షణ ముందు మాయ యొక్క అనేక రకాలైన ఆకర్షణలు నీచంగా అనిపిస్తాయి.అసారంగా అనుభవం అవుతాయి.ఈ ఆత్మిక ఆకర్షణ అనేది సదాకాలికంగా వర్తమానం మరియు భవిష్యత్తులో అనేక జన్మలు హర్షితంగా తయారుచేస్తుంది. అనేరకాలైన దు:ఖం, అశాంతి యొక్క అలల నుండి తొలగించేది. అందువలనే ఆత్మిక దీపపు పురుగులు అన్నీ ఈ సభలోకి చేరుకున్నాయి.

బాప్‌దాదా దీపపుపురుగులను చూసి సంతోషిస్తున్నారు. అందరి మస్తకంలో పవిత్రమైన స్నేహం, పవిత్రమైన సంబంధం, పవిత్రజీవితం యొక్క పవిత్ర దృష్టి,వృత్తి యొక్క గుర్తులు మెరుస్తున్నాయి.అందరి తలపై ఈ అన్ని రకాలైన పవిత్రతకు గుర్తుగా లైట్ కిరీటం మెరుస్తుంది.సంగమయుగీ బ్రాహ్మణజీవితం యొక్క విశేషత - పవిత్రతకు గుర్తుగా ఈ లైట్‌కిరీటం ప్రతి ఒక బ్రాహ్మణ ఆత్మకి బాబా ద్వారా లభిస్తుంది. పవిత్రతయొక్క లైట్ కిరీటం రత్న జడిత కిరీటం కంటే అతి శ్రేష్టమైనది. మహానాత్మ,భాగ్యవాన్ ఆత్మ, ఉన్నతోన్నతమైన ఆత్మకి గుర్తు - ఈ కిరీటం. మీరందరూ ఈ విధమైన కిరీటధారి అయ్యారా? బాప్‌దాదా లేదా తల్లి - తండ్రి ప్రతి ఒక బిడ్డకి జన్మతోనే “ పవిత్రభవ” యొక్క వరదానం ఇస్తున్నారు. పవిత్రత లేకపోతే బ్రాహ్మణ జీవితమే

Created by Universal Document Converter